నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మంగళవారం 20, ఫిబ్రవరి 2024





## ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్ససిరీస్ ప్రారంభించిన మంత్రి



2 లో..

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ జయంతి

# ఉత్సవాలులో పాల్గొన్న మంత్రి పొంగులేటి





2 లో..

**ఖమ్మం సూర్య బ్యూరో ఫిబ్రవరి,19:** శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించా లని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూసుమంచిలో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని సంత్ సేవాలాలల్ మహరాజు చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు తుది ఓటరు జాబితా విడుదల



2 లో..

## పోలీస్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఖమ్మం రూరల్, ట్రాఫిక్ ఏసీపీలు



2 లో..

## పోలీసు కమిషనర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం



2 లో..

**ఖమ్మం సూర్య ప్రతినిధి** పెట్టుబడులు పెడితే రెట్టింపు నగదు చెల్లస్తామని నమ్మబలికే స్కీమ్ ల పట్ల అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవేన్స్ డే కార్యక్రమం నిర్వహించారు.

# మంత్రి తుమ్మల పర్యటన

## రైస్ ఇండస్ట్రీస్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సూర్య బ్యూరో / పెనుబల్లి మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పెనుబల్లి మండలంలో పర్యటించారు. పెనుబల్లి మండలం లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన సూర్య తేజ రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవానికి హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయనంద్ తో కలిసి మంత్రి తుమ్మల రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు.



2 లో..

# ఎన్నికల సంఘం నిబంధనలు మేరకు తుది ఓటరు జాబితా విడుదల

ఖమ్మం ఫిబ్రవరి,19:భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా తుది ఓటరు జాబితారూపొందించి విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్ కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్లతో ఓటరు జాబితా, పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024లో భాగంగా ఫారం 6, 7, 8 ల ద్వారా అందిన దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి, సమగ్ర విచారణ జరిపి, పరిష్కరించి ఆన్లైన్లో వివరాలు నమోదు చేసి తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి వారం సమావేశాలు నిర్వహించి వారి సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని, మృతి చెందిన వారి వివరాలు జాబితాను తొలగించేందుకు నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం తొలగించడం జరిగిందని, 18 సంవత్సరముల



వయస్సు కలిగిన నూతన ఓటరు నమోదుకు దరఖాస్తులు స్వీకరించి పూర్తిగా పరిశీలించి జాబితాలో నమోదుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వీస్ ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఓటరు టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటరు నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకొని 18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ జాబితా రూపొందించడం జరిగిందని, శాసనసభ సెగ్మెంట్ల వారిగా నూతనంగా నమోదు అయిన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధృవీకరించుకోవాలని తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ ఎస్.ఎస్.ఆర్-2024లో భాగంగా నూతన ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పులు, మరణించిన వారి వివరాలు తొలగింపుపై భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి చర్యలు తీసుకొని సమగ్రమైన జాబితా రూపొందించడం జరిగిందని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్నాయక్, ఖమ్మం, కల్లూరు ఆర్డిఓలు జి.గణేష్, అశోకచక్రవర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు కె.శ్రీరామ్, మదన్గోపాల్, కలెక్టరేట్ ఏ.ఓ అరుణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ఖమ్మం అర్బన్ తహశిల్దార్లు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్ససిరీస్ ప్రారంభించిన మంత్రి

.ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) ఖమ్మంలో ఆటోమోటివ్ కార్ ఆక్ససిరీస్ ఖమ్మం నూతన షోరూమ్ ను రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ , సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్ స్పేర్ పార్ట్స్ ఆండ్ ఆక్స సిరీస్ రంగంలో మెట్రోపాలిటన్ నగరాలకు ఏమాత్రం తీసిపోకుండా ఖమ్మం నగరం వర్తక , వాణిజ్య వ్యాపార రంగాలలో మరింత విస్తరించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.. ఖమ్మం యువకులు ఈ రంగంలో తమ ప్రావిణ్యతను అనుభవాన్ని జతకలిపి వినియోగదారులకు నాణ్యమైన సేవలను మన్నికైన వస్తువులను అందించి వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే తమ వ్యాపారాలు లాభసాటిగా ఆప్యాయతతో కొనసాగుతాయని మంత్రి పొంగులేటి అన్నారు. సంస్థ యజమానులు జావీద్, ఇమ్రాన్ ఇద్దరు కలిసి సంస్థను ఏర్పాటు చేసుకుని ఆటోమోటివ్ కార్ ఆక్సిసిరీస్ నూతన షోరూమ్ సేవలను మరిన్ని బ్రాంచులుగా విస్తరించే విధంగా కృషి చేయాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి జావీద్ , ఇమ్రాన్ లు శాలువాతో ఘనంగా సత్కరించారు.

# పోలీసు కమిషనర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం.

బాధితుల ఫిర్యాదులలో ఇన్వెస్ట్మెంట్ స్కీం పేరుతో లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన దివ్యాంగులను మోసం చేశారని నగరానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ ఆదేశించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రివేన్స్ డే సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 25 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు, కుటుంబ , వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు , భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు.

# శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహా రాజ్ జయంతి ఉత్సవాలులో పాల్గొన్న మంత్రి పొంగులేటి





చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకొని నలుగురికి సహాయపడేవారన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్దతిగా మార్చారని, 10 కోట్ల బంజారా ప్రజలు ఎక్కడ్కైనా ఒకే రకంగా మాట్లాడుకోగలుగుతున్నారన్నారు. తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజరాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారని మంత్రి తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, మానవ హింస, మధ్యం, ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారన్నారు. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని మనిషి మనీషిగా ఎలా ఎదగాలో తెలియచెప్పారన్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలని ఆయన జయంతి, వర్ధంతులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.కార్యాక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీరామ్, గిరిజన సంక్షేమ శాఖ డి.డి విజయలక్ష్మి, కుసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయ పాలెం, నేలకొండపల్లి తహశీల్దారు సురేష్, రాంప్రసాద్, రామకృష్ణ, గౌరీ శంకర్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, ఇర్గేషన్ ఇఇ వెంకటేశ్వరరావు, నాయకులు ధరావత్ రాంమూర్తి, తేజావత్ భాస్కర్, జర్పుల బద్రు, నరేష్, భూక్యా సురేష్, బోడా మంగిలాల్, భూక్యా చంద్రు, స్థానిక ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మినారాయణ మద్దినేని సర్ణకుమారి తదితరలు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల పర్యటన



స్వాగతం పలికిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లంక సాగర్ క్రాస్ రోడ్డు వద్దకు చేరుకుని మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ పెనుబల్లి మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో మాజీ కార్పొరేటర్,పలువురి చేరిక



**ఖమ్మం ఖానాపురం హావేలీ ఫిబ్రవరి 19 :** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో సోమవారం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖానాపురం హవేలీ లోగల ఏడవ డివిజన్ నుండి మాజీ కార్పొరేటర్ ఆతుకూరి హనుమాన్ తోపాటు ఆతుకూరి రాములు ఇతరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ... వారి మెడలలో కాంగ్రెస్ పార్టీ కండువాలను ధరింప చేశారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికైన తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పనిచేయడానికి పలువురు ఆసక్తి చూపడంతో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పరిశీలకులు భావిస్తున్నారు. ఎలాంటి వాద వివాదాలకు తావునివ్వని విధంగా, హుందా రాజకీయాలకు , పెద్దమనిషి తరహాలో తుమ్మల వ్యక్తిత్వం అందర్నీ ఆకర్షించడమే కాకుండా ఆయన ఆధ్వర్యంలో పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారని పలువురు పేర్కొంటున్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొల్లమందల లక్ష్మణరావు(45)అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పెనుబల్లి గ్రామానికి చెందిన లక్ష్మణరావు శనివారం రాత్రి సమయంలో గంగదేవిపాడు వైపు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా గంగదేవి పాడు నుండి వియ్యం బంజర్ గ్రామాం వైపు వస్తున్న బొలెరో వాహనం ఢీ కొట్టిందని తీవ్రంగా గాయపడడంతో స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మృతుడికి భార్య పెళ్లయిన ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఖమ్మంలో ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ ప్రమాద ఘటనపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు వియ్యం బంజర ఎస్సై వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 300 రాగి జావ పాత్రలు అందజేత



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:–** విద్యార్థులు సేవా దృక్పథం కలిగి ఉండాలని క్రమశిక్షణ నిరంతర పఠనంతో ఉన్నత స్థానాలకు ఎదుగు తారని ముదిగొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె శాంతి అన్నారు.సోమవారం ముదిగొండ ఉన్నత పాఠశాలలో పరిశ సీతారత్నం ఛారిటబుల్ ట్రస్ట్ అందించిన రాగి జావా పాత్రలను బహుకరణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. నిరంతరం పఠనం ద్వారా విద్యార్థులు మంచి ఫలితాలు తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని తద్వారా ఉపాధ్యాయులు గ్రామస్థులకు మంచి పేరు తీసుకురావాలని పరశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పి సురేష్, గురవయ్య పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి శ్యామ్ సుందరి సునీత, శచేంద్ర బాబు, పద్మ , వెంకన్న, బాలకృష్ణ రామారావు, విజయ, అమృత కుమార్, అరుణ శ్రీ మాధవి, సుభాషిణి, స్వరుప, బ్రహ్మాజి, జయలక్ష్మి, సంధ్య శ్రీ , పద్మావతి,రెబ్బాని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్.

**ఖమ్మం సూర్య బ్యూరో ఫిబ్రవరి,19:**



ప్రజాపాలన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనువెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందింరలో శాఖల వారీగా అందిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ శాఖలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైద్రాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టి తీసుకున్న చర్యలు తెలియజేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రతేక శ్రద్ధ కనబర్చాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డిఓ గణేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## స్కూలో చిన్ననాటి స్నేహితుడు చికిత్స కోసం ఆర్థిక సహాయం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి19)పెరేపల్లి గ్రామం స్కూలులో వారంతా చిన్ననాటి స్నేహితులు, కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు.ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు రోడ్డు ప్రమాదంలో వారు కుటుంబం గాయాలయ్యాయి. విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకుని చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు.ఈ మేరకు తల కొంత నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి కుటుంబానికి అందజేశారు.వివరాల్లోకి వెళ్తే,సింగరేణి మండలం మండలంలోని పేరేపల్లి గ్రామానికి చెందిన శివ అగర్వాల్ గత ముప్పయి సంవత్సరాల క్రితం హైదరాబాదు వెళ్లి అక్కడ స్థిర పడ్డారు. గత నాలుగు నెలల క్రితం రోడ్డు ప్రమాదం లో వారి కుటుంబం గాయాలు అయ్యాయి. దీంతో వారి కుటుంబం తాత్కాలికంగా ఉపాదిని కోల్పోయారు.అంతేగాక వైద్యానికి అధికంగా ఖర్చు అవ్వడంతో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నారు.

శివ అగర్వాల్ తోటి మిత్రులతో కలిసి 1993లో పదో తరగతి,కారేపల్లి లో చదువుకున్నాడు. ఈ బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రులంతా కలిసి చిన్న నాటి మిత్రుడి ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.26.000 వేలును సేకరించారు.ఆ నగదును ఆదివారం హైదరాబాద్ వెళ్లి స్నేహితుని కుటంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ బాల్య మిత్రులు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ట్రస్ట్ ఖమ్మం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కందుల ప్రసాద్,నక్క వినయ్ సాగర్,నిర్మల,డిస్కామ్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ తులసిరామ్,అదేర్ల నాగేశ్వరరావు,కలిసి ఆమొత్తాన్ని అందజేశారు.మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను పలువురు, అభినందించారు.

## వైరా నూతన ఎంవీఐగా బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ గా ఏ. వరప్రసాద్ సోమవారం వైరా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన బాదావత్ శంకర్ నాయక్ బదిలీపై ఆసిఫాబాద్ జిల్లాకు వెళ్లిన విషయం విధితమే. ఖమ్మంలో విధులు నిర్వహిస్తున్న వరప్రసాద్ ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. వాహనాలకు అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తనను నేరుగా సంప్రదించాలని కోరారు.

## పోగొట్టుకున్న స్మార్ట్ ఫోన్ ను వెతికి ఇప్పించిన కమాండ్ కంట్రోల్ సీఐ అంజలి

ఖమ్మం సూర్య,ప్రతినిధి..ఆటోలో ప్రయాణం చేసి స్మార్ట్ ఫోన్ పోగొట్టుకున్న మెడికో స్టూడెంట్ సాయి ప్రియాకు,కమాండ్ కంట్రోల్ సీఐ అంజలి తిరిగి ఇప్పించి మెప్పు పొందారు.ఖమ్మం నగరంలో సోమవారం స్టూడెంట్ సాయి ప్రియ మమత కాలేజ్ కు వెళ్లే క్రమంలో ఆటో ఎక్కి దిగింది.ఆటో దిగిన వెళ్లిన కొద్దీ సేపటికి ఫోన్ పోగొట్టుకున్నట్లు గుర్తించి,మెడికో స్టూడెంట్ ఖానాపురం హావేలి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసింది.హావేలి పోలీసుల సూచన మేరకు...సీఐ అంజలి కమాండ్ కంట్రోల్ నుంచి సీసీ కెమెరాల లో స్టూడెంట్ ట్రావెల్ చేసిన ఆటోను గుర్తించారు.డ్రైవర్ గోపి నాయక్ ను సంప్రదించి ఆటో తనిఖీ చేశారు.ఆటో సీటుపై సైలెంట్ మోడ్ లో ఫోన్ ను డ్రైవర్ సీఐ కి అప్పగించాడు.డ్రైవర్ చేతుల మీదుగా మెడికో స్టూడెంట్ సాయి ప్రియాకు ఫోన్ ఇవ్వడం జరిగింది.




## సింగరేణి మండల ఎస్సైగా రాజారాం

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి19) మండల ఎస్సైగా ఎన్.రాజారాం సోమవారం బాధ్యతలు చేపట్టారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏడూళ్లబయ్యారం కరకగూడెంలో ఎస్సైగా పని చేసిన రాజారాం బదిలీపై కారేపల్లికి వచ్చారు.సింగరేణిలో ఎస్సైగా పని చేసిన పుష్పాల రామారావును ఖమ్మం సీసీఎస్‌కు బదిలీ చేశారు.ఈసందర్భంగా నూతన ఎస్సై రాజారాం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మండల ప్రజలు సహకరించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచన్నట్లు తెలిపారు.బాధితులు తమ సమస్యలను నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి చెప్పుకోవచ్చన్నారు.

## మండల అధికారులకు శుభాకాంక్షలు తెల్పిన నాయకులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి19 ) మండలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన అధికారులను సోమవారం వివిధ పార్టీల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు గుగులోత్ హర్షానాయక్,నునావత్ సాయికిరణ్ ఆధ్వర్యంలో యువకులు ఎంపీడీవో జీ.సురేందర్,తహసీల్ధార్ సంపత్‌కుమార్‌లను కలిసి వారిని శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం పధకాలను అర్హులైన పేదలకు అందేలా కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గుగులోత్ రాజేష్, లావుడ్యా రాజ్‌కుమార్,వాంకుడోత్ రాంబాబు,శ్రీను,వాంకుడోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సీ పీ ఐ యం యల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ

కల్లూరు సూర్య న్యూస్ ఫిబ్రవరి (19) : వచ్చేనెల మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరుగు సీ పీ ఐ యం యల్ ప్రజాపంథా, సీ పీ ఐ యం యల్, ఆర్ ఐ పీ సీ సీ , సీ పీ ఐ యం యల్ 3 విప్లవ పార్టీల ఐక్యత మహాసభలను జయప్రదం చేయాలని, పట్టణం లో పోస్టల్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కే పుల్లారావు మాట్లాడుతూ,ఈ మార్చి 3 న ఖమ్మంలో బహిరంగ సభ జరుగుతుంది .ఈ సభకు రైతులు ,కార్మికులు ,ఉద్యోగ సంఘాలు, రైతు కూలీలు వేలాది సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు రావూరి వెంకటేష్ ,ముత్తయ్య, ఆనందరావు ,చంద్రావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# చేసేది "కాటి" పని...

**సామాజికజ సేవలో సంతృప్తి...**
**అక్షర జ్ఞానం లేని ఆదర్శ ప్రాయుడు...**
**బాలు చారిటబుల్ ట్రస్ట్ సేవలపై**
**సూర్య దిన పత్రిక ప్రత్యేక కథనం.**









**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

స్వతహాగా ఆర్థికంగా ఉండి,పలువరికి అప్పుడప్పుడు ఆర్థిక సహాయం చేసే వారిని మనం చూస్తుంటాం.సామాజికసేవ చేయడం ఒక్కరితో సాధ్యం కాదనిని భావించి,కొందరు గ్రూప్ గా ఏర్పడి...తలకొంత విరాళంగా సేకరించి నిరుపేద కుటుంబాలకు సేవ చేసే వారిని మనం మరికొంతమందిని చూస్తుంటాం.కానీ పైన తెలిపిన వారికి భిన్నంగా.... సేవే తన అభిమతంగా గా భావించి... నిరుపేద,యాచకులకు, వృద్దులకు, వికలాంగులకు,అనాథ శరణలయాల్లో ఒంటరి జీవితం అనుభవించే వారికి,అనాథ పిల్లలకు తన వంతు సహాయంగా ఎవ్వరి వద్ద చేయి చేయిచాచ కుండా తన సొంత ఖర్చులతో ఉచితంగా బట్టలు,భోజనం,పండ్లు,బ్రెడ్ పంపింజ్ వంటి సామాజిక సేవ చేస్తూ పలువురి మన్ననలను పొందుతున్న వ్యక్తే చేరుకుపల్లి బాలు.అంతే కాదు అనాథ శవాలు గా ఎవరైనా చనిపోయారని బాలు కు ఫోన్ చేస్తే...అనాథ శవాన్ని తన బృందంతో స్మశాన వాటికకు తీసుకెళ్లి ఉచితంగా అంత్యయక్రియలు చేయడం అభినందనీయం.ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ కు చెందిన 50 ఏళ్ల వృద్ధుడయిన చేరుకుపల్లి బాలు వంశపారంపర్యంగా వస్తున్న కాటి కాపరి వృత్తిని నమ్ముకుని కుటుంబ పోషణ చేసుకుంటూ జీవిస్తున్నాడు.ఖమ్మంలోని పలు డివిజన్ లలో ఆకాలమరణం మరణం చెందిన డెడ్ బాడీ లకు స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహిస్తూ వచ్చిన డబ్బు పై ఆధారపడి జీవిస్తుంటాడు. కోవిడ్ పరిణామం తో ఎన్నో శవాలు పిట్టల్లా రాలిపోయిన యాదృచ్ఛిక ఘటనను మనం ఎప్పటికి మరువలేము.అందరూ ఉండి, ఎవ్వరులేని అనాథ శవాలుగా స్మశాన వాటికకు తరలించి కాల్చే ప్రతి చితి బాలుకు కంట నీరు పెట్టించింది.అదే ఘటన తనను సేవ వైపు కదిలించింది.బ్రతికి ఉన్నప్పుడే మనం పదిమందికి సహాయపడి...వారి మన్ననలను పొందితే అదే మన పుట్టుకకు సార్ధకత అవుతోందని తలంచి సేవ చేసేందుకు ముందడుగు వేశాడు.అప్పటి నుంచి తన కష్టార్జితంతో,ఎలాంటి స్వార్థ ప్రయోజనం లేకుండా సామాజిక సేవ చేయడం తన ధ్యేయంగా పెట్టుకున్నాడు.కరోనా విలయప్రతాపంతో శవాలు కుప్పలు తెప్పలుగా స్మశాన వాటికలకు వస్తుండటంతో, కనీసం ఆ డెడ్ బాడీలను కాల్చడానికి,పూడ్చడానికి ఎవ్వరు కూడా ముందుకు రాలేదు.అప్పటి మున్సిపల్ కమిషనర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు మున్నేరు కాల్వ ఒడ్డు లో ఉన్న స్మశాన వాటికలో పని చేసే చేరుకుపల్లి బాలు తో పాటుగా పలువురు కాటికాపరులు ప్రాణాలకు తెగించి ఎన్నో అనాథ శావాలకు అంత్యక్రియలు చేశారు.ఈక్రమంలో కాటికాపరులు ఒక్కరు, ఇద్దరు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఎంతోమంది కోవిడ్ బారిన పడి పునర్జన్మ పొందారు.కోవిడ్ కిట్లు వేసుకోకుండానే శావాలకు అంత్యయ క్రియలు చేస్తున్న కాటికాపరి సేవను గుర్తించి కోవిడ్ కిట్ లను అందజేశారు.కిట్లు వేసుకుని కాటికాపరులు గణనీయమైన సేవను అందించి ఎంతోమంది మన్ననలను పొందిన వారిలో ఒక్కరు చేరుకుపల్లి బాలని చెప్పొచ్చు.అంతటి సేవను అందించిన చేరుకుపల్లి బాలులో నిరుపేదలకు సేవ చేయాలనే దృక్పథం, దృఢ సంకల్పం ను ఆయుధంగా మలుచుకున్నాడు. రెట్టింపు ఉత్సాహంతో ఎవ్వరిని విరాళాలు అడగకుండా,తాను శవాలు కాల్చగా వచ్చే డబ్బుతో సేవ చేయడం ఆరంభించాడు.అతడి సేవ ఇప్పుడు పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది.సేవ చేసేందుకు ప్రభుత్వ గుర్తింపు గా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి బాలు చారిటబుల్ ట్రస్ట్ పేరుతో చేరుకుపల్లి బాలు మరో అడుగు ముందుకు వేసి తన సేవను కొనసాగిస్తున్నాడు. తన మామ బాలు సేవలో భాగస్వామ్యం కావాలని ఆలోచనతో బీటెక్ విద్యానభ్యసించిన కుక్కల ప్రవళిక కూడా ఇదే ట్రస్ట్ లో సభ్యురాలు గా ఉంటూ తానుకూడా సామాజిక సేవలో నిమగ్నమవ్వడాన్ని నెటీజన్లు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.

## హాస్టళ్లను తనిఖీ చేసిన తహసిల్దార్





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు పలు హాస్టళ్ళ ను తనిఖీ చేశారు. స్థానిక కస్తూరి భా బాలికల విద్యాలయాన్ని, బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేశారు. వంటగదులను, టాయిలెట్లను, పరిసరాలను, నీటి సౌకర్యాన్ని,వంటలను పరిశీలించారు. బియ్యంతో పాటు ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. పలు సూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం పై ప్రధాన దృష్టి సారించాలన్నారు.

## డీఎం అండ్ హెచ్ఓ గా పదవి బాధ్యతలు చేపట్టిన వరికూటి సుబ్బారావు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 19 ఖమ్మం నగరం ఖమ్మం జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు డిఎం %డ% హెచ్ఓ గా పదవీ భాధ్యతలు స్వీకరించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో క్షయ వ్యాధి నివారణ విభాగంలో వైద్య సేవలు అందించిన డాక్టర్ వరికూటి సుబ్బారావు వారు చేసిన సేవలకు గాను ప్రభుత్వ ఉత్తమ డాక్టర్ గా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు పొందారు వారి సేవలను గుర్తించి ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ డిఎం అండ్ హెచ్ఓ గా పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలియజేశారు

# పేదల బాధలను తీర్చిన ఆదర్శవాది ఎస్సై పుష్పాల

**వీధి నిర్వాహణలో మానవత దృక్పథం అవసరమే-ఎస్సై రామారావు**
**కారేపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్సైకు ఘనంగా పౌరసన్మానం..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఫిబ్రవరి)సమస్యలపై సత్వరం స్పందించే ఆదర్శవాది కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అన్నారు. ఆదివారం కారేపల్లి ఎస్సైగా పని చేసి బదిలీపై వెళ్తున్న పుష్పాల రామారావుకు కారేపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా పౌరసన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భీమవరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, పీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ), పోలగాని శ్రీనివాస్,బీఆర్ఎస్ నేత సంత ఆలయ చ్కెర్మన్ అడ్డగోడ ఐలయ్య, సీపీఐ మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి, టీడీపీ నాయకులు చిన్ని శ్రీనివాస్ లు మాట్లాడుతూ చీమలపాడు పేలుడు ఘటనలో కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు సమయస్ఫూర్తి, తక్షణమే స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించటంతో మృతులు సంఖ్య తగ్గిందన్నారు. రాజకీయంగా చ్కెతన్య కల్గిన మండలంలో విధి నిర్వాహణ కత్తిమీద సాములంటిదని వామఫక్షాలు బలంగా ఉండి, పోడు సమస్య తీవ్రంగా ఉన్నా ఎస్సై పుష్పాల రామారావు అందరికి అంగీకారమైన రాజీ మార్గాన్ని ముందుకు తీసుకవచ్చి సమస్య తీవ్రతను తగ్గించేవారని కొనియాడారు. సేవా కార్యక్రమాలతో పెద్ద, చిన్న అందరిని అకట్టుకున్న ఎస్సై రామారావు బదిలీపై వెళ్తునా ఆయన సేవలు మరో రూపంలో మండలానికి ఇవ్వాలని కోరారు.సన్మాన గ్రహిత ఎస్సై పుష్పాల రామారావు మాట్లాడుతూ విధి నిర్వాహణలో మానవత దృక్పథం అవసరమేనన్నారు. తన విధి నిర్వాహణలో ఉన్నతాధికారులతో పాటు జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారం మరవలేనిదన్నారు. అనంతరం ఎస్సైను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు అనంతారపు వెంకటాచారి,ప్రధానకార్యదర్శి పగడాల నాగేశ్వరరావు, కోశాధికారి పాలిక శ్రీనివాస్, సహాయకార్యదర్శి తేళ్ల శ్రీనివాసరావు,ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, ప్రముఖ వ్యాపారాలు సురేందర్‌మనియార్, నల్లపాటి శ్రీనివాస్, సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి, యువకులు గంగరబోయిన సాయిపూర్ణ, కంచి తరుణ్,జర్నలిస్టులు దమ్మాలపాటి కృష్ణ,గుడెల్లి శ్రీనివాస్,చిన్ని ప్రవీణ్, ముక్కా వెంకటేశ్వర్లు, బానోత్ బాలు, జే.శ్రీను,కందుల ప్రసాద్,జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో సన్మానం వివిధ రాజకీయ పార్టీల నాయకులు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావును సన్మానించారు.భాగ్యనగర్‌తండా ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరినందరాజ్ ఎస్సైను సన్మానించి మిఠాయిలు అందజేసారు.సన్మానించినవారిలో కాంగ్రెస్ నాయకులు కడియాల సుధాకర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



# చిల్లా శ్రీనివాసరావు దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య





**ఇల్లందు టౌన్ సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు పట్టణ కాంగ్రెస్ ప్రముఖ నాయకుడు చిల్లా శ్రీనివాసరావు, విజయభారతి దంపతుల వివాహ వార్షికోత్సవంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని ఆశీర్వదించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన వివాహ వార్షకోత్సవ వేడుక సందర్భంగా ఇల్లందు పట్టణ కాంగ్రెస్ నాయకుడు చిల్లా శ్రీనివాసరావుబివిజయ భారతి వివాహ వార్శికోత్సవానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య కాంగ్రెస్ ప్రముఖ నేత కోరం ముఖ్య అనుచరుడు చిల్లా శ్రీనివాసరావు విజయభారతి దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసే విధంగా కష్టంచి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని ప్రధానంగా యువత ప్రజలకు సర్వీస్ చేసేందుకు ముందుకు రావాలని,ఫలితంగా నాయకులతో పాటు పార్టీ అధిష్టానం గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్యకు చిల్లా శ్రీనివాసరావు దంపతులు పాదాభివందనం చేసి ఆశీస్సులను పొందారు. అనంతరం కోరం కనకయ్యకు వివాహ వార్షికోత్సవ వేడుకకు వచ్చి ఆశీర్వదించినందుకు చిల్లా శ్రీనివాసరావు దంపతులు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోచికొండ సత్యనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు తాటి బిక్షం, కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప, పట్టణ నాయకురాలు మేదరి నిర్మల, ప్రముఖ టిఆర్ఎస్ నాయకులు ముత్యాల యుగంధర్, కాంగ్రెస్ యువ నాయకులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరగబోయే సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

– మాలోత్ భోజ్య నాయక్



చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)–మండల పరిధిలోని వీరబ్రహ్మం గుడి పక్కన నేడు సేవాలాల్ 285వ జన్మదిన వేడుకలను ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. ఈ వేడుకలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ భోజ్య నాయక్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ హాజరుకానున్నారు అలాగే చంద్రుగొండ మండలం వివిధ మండలాల నుండి సేవాలాల్ నాయకులు సంఘాలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

# ఎమ్మెల్యే కు పుష్పగుచ్చం అందజేసిన మండల అధికారులు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యను నూతనంగా బాధ్యతలు స్వీకరించిన టేకులపల్లి తహసీల్దార్ ఎన్ నాగ భవాని , మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి రవీంద్రరావులు సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారము పుష్పగుచ్చం అందచేసి , శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.

# చత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా నడుద్దాం..

**–ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు..**
**–బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దేవి బాల కిరణ్..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–చత్రపతి శివాజీ ఆశయాలకు అనుగుణంగా మనమందరం ముందుకు సాగాలని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఈడూరి దేవి బాల కిరణ్ శర్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో సోమవారం చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు అన్నపురెడ్డిపల్లి బాలాజీ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ హైందవ జాగృతికి భారతీయుల హిందూ సంరక్షకానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. యువత ఆయన పట్టుదల, కృషి, హిందూ ధర్మాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. అనంతరం బాలాజీ యూత్ సభ్యులు గ్రామంలో శివాజీ మహారాజ్ చిత్రపటంతో బైక్ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బాలాజీ యూత్ సభ్యులు, యువత, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులోని రామా టాకీస్ ఏరియా లో భారతీయ జనతా పార్టీ వారి ఆధ్వర్యంలోచత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా సేవాహి సంఘటన ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఉచిత పోషక భోజన ఆహార పొట్లాలు అందజే సారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా బిజెపి సీనియర్ నాయకులు బిజెపి జిల్లా సంస్థ గత కార్యాలయ ప్రముఖు గుమలాపురం సత్యనారాయణ పాల్గొని చత్రపతి శివాజీ జీవిత విశేషాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుందరమ్మ, రాజేశ్వరి,, ప్రశాంతి, జి. నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారులను కలిసిన డీసీఎంఎస్ ఛైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)– ఇటీవల బదిలీపై వచ్చి, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పలువురు అధికారులను ఉమ్మడి ఖమ్మం జిల్లా మార్కెటింగ్ సొసైటీ ఛైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారిగా (డి సీ ఓ) బాధ్యతలు తీసుకున్న సయ్యద్ ఖుర్షిద్ ను కొత్వాల కలిసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ లు నల్లబోతుల సుబ్బారావు, బీ రాజు, పాల్వంచ సొసైటీ సీ ఈ ఓ జీ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చౌగాని పాపారావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పాల్వంచ మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జీ వివేక్ ను డీసీఎం ఎస్ ఛైర్మన్ కొత్వాల తోపాటు మాజీ జెడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, నాయకులు కందుకూరి రాము, పైడిపల్లి మనోహర్, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, శెట్టిపల్లి తిరుపతయ్య, రెడ్డి, తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆదివాసీల సాంప్రదాయాలను సంస్కృతిని గౌరవించండి..

**శ్రీ సమ్మక్క సారక్క జాతరకు ప్రభుత్వం సెలవు ప్రకటించాల్సిందే**

**జీ యస్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ**



చర్ల , సూర్య (మేజర్ న్యూస్ )–ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాల ఆచారాల ప్రకారం గా ఘనంగా జాతర నిర్వహిస్తున్న ఆదివాసీలు జాతరను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించాలని చతిస్గడ్ ఒరిస్సా మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి పెద్ద మొత్తంలో ఆదివాసీలు మరియు ఇతర సామాజిక వర్గాల భక్తులు జాతరకు వచ్చి మొక్కులు తీర్చుకుంటున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రం ఆదివాసీల సంప్రదాయ సాంస్కృతిక ఆచారాలను తూచా తప్పకుండా ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని 21 నుండి 24 వరకు ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. లంబాడి సామాజిక వర్గానికి చెందిన సేవాలాల్ జయంతికి రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటిస్తూ మరియు నిధులు కూడా విడుదల చేస్తున్నది. ఏ ప్రభుత్వము రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ ఆదివాసీలను మాత్రం చిన్న చూపుగానే చూస్తున్నారని విమర్శించారు. సెలవు ప్రకటిస్తే ఆదివాసి విద్యార్థులు ఉద్యోగస్తులుసమ్మక్క సారక్క జాతరకు వెళ్లి మొక్కులు తీర్చుకుంటారని ఆశాభవం వ్యక్తం చేశారు.

# ఈనెల 25 నుండి బిజెపి విజయ సంకల్ప యాత్ర



**-భద్రాచలంలో ప్రారంభించనున్న చత్తీస్గడ్ సీఎం విష్ణుదేవ్ సాయ్**

**-జెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్**

కోత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-మూడోసారి కేంద్రంలో అధికారమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 25 నుండి విజయ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ తెలిపారు..ఈనేపథ్యంలో సోమవరం కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా కార్యాచరణ రూపొందించారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్,కాంగ్రెస్ కు ఓటు వేస్తే అది నిరుపయోగం అయిపోతుందని, వాళ్ళు గెలిచాక పార్టీలు మరటమే తప్ప ప్రజలకు ఉపయోగం లేదని అన్నారు.ఈవిషయాన్ని తెలంగాణ వ్యాప్తంగా ప్రజలకు అవగాహ కల్పిస్తూ, నరేంద్రమోదీ ని 3 సారి ప్రధానిగా ఆశీర్వదించాలని యాత్రల ద్వారా ప్రజలను కోరడం జరుగుతుందని తెలిపారు.ఈనెల 25 నుండి భద్రాచలంలో యాత్ర ప్రారంభమవుతుందని దీనికి ముఖ్య అతిథిగా ఛత్తీస్గడ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయ్ హాజరై యాత్ర ని ప్రారంభించి , పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశజంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలంచెర్వు శ్రీనివాసరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, సుజాతనగర్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్, బీజేవైం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ కుమార్,కొత్తగూడెం పట్టణ ప్రధాన కార్యదర్శి గొడుగు శ్రీధర్, జిల్లా నాయకులు బాల వెంకట్ రెడ్డి, జతంగి కృష్ణ,తెలంగాణ రాష్ట్ర చేతివృత్తుల సేవ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.

## కే ఎల్. ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కళాశాల లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుక







పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కే .ఎల్. ఆర్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ కళాశాల లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి.ఈ క్రమంలో కే. ఎల్. ఆర్ ఫిజియోథెరపీ కళాశాలలో 2018 సంవత్సరం చెందిన 34 మంది విద్యార్థిని విద్యార్థులకు డిగ్రీ పట్టా అందజేసిన కే.ఎల్.ఆర్ విద్యాసంస్థల చైర్ పర్సన్ కె. నాగమణి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్స్ కంప్లీట్ అయిన ప్రతి విద్యార్థి ఉన్నత భవిష్యత్తు కలిగి మెడికల్ రంగంలో మెరుగైన సేవలు అందించాలని ఈ విద్యతో స్వయం ఉపాధి పొంది అందరికీ మార్గదర్శంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. ఎల్ లక్ష్మణరావు, కె.ఎల్. ఆర్ విద్యాసంస్థల డైరెక్టర్లు మురళి ప్రసాద్గారు..కాశీ విశ్వనాథం, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డేవిడ్ సునీల్ రావు, అధ్యాపకులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మ్యాథమెటిక్స్ ఒలంపియాడ్ లో జిల్లాస్థాయి లో రెండవ ర్యాంకు సాధించిన పాల్వంచ విద్యార్థిని




పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ లో పాల్వంచ మార్కెట్ ఏరియాలో ఉన్న స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ విద్యార్థిని గుమ్మళ్ల జయలేఖ జిల్లా స్థాయిలో రెండవ ర్యాంకును సాధించినట్లు ప్రిన్సిపల్ పి పుష్పలత ఒక ప్రకటనలో తెలియజే సారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు సోమవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా విజేతకు బహుమతి ప్రధానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భముగా అధ్యాపకులు జి భాస్కరరావు, జి శ్రీనివాస్ రెడ్డి, వై.స్వరూప, మ్యాథమెటిక్స్ అధ్యాపకురాలు మౌనిక మరియు ఇతర భోధనా సిబ్బంది విజేతకు అభినందనలు తెలియజేసారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు".

పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-బహుజన ఐక్య వేదిక,బహుజన విజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి 394 వ జయంతి వేడుకలను సోమవారం పాల్వంచ పట్టణం శ్రీ సిద్ధార్థ పాఠశాలలో షేక్ నబీసాహెబ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బ్రాహ్మణ ఆధిక్యం రాజ్యంలో శూద్రుడు అయిన శివాజి చక్రవర్తిగా,రాజుగా పరిపాలించే స్థాయిని జీర్ణించుకోలేని ఆధిపత్య బ్రాహ్మణ వ్యక్తి విషం ప్రయోగంతో పన్నిని కుట్రలో శివాజి మరణించారని గుర్తుచేసారు.యుద్ధతంత్రంలో ఆరితేరి అధిక రాజ్యాలను వశం చేసుకున్న గొప్ప వీరుడని,యుద్ధ నైపుణ్యాలను,యుద్ధ రీతిని ఉపయోగించే తీరు అమోఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం,బహుజన విజ్ఞాన వేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు, డాక్టర్ శేషగిరిరావు బండి లక్ష్మణ్, తురక లక్ష్మయ్య,నిమ్మల రాంబాబు,శనగ రామచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఓటర్ టర్న్ ఔట్ పెరిగేలా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలి



**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.స్వీప్ కార్యక్రమాల నిర్వహణ, పెండింగ్ ఓటరు దరఖాస్తులు వంటి పలు అంశాలపై ఆయన సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అదనపు కలెక్టర్ పి. రాంబాబు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఓటర్ల నమోదుకు జనవరి 1, 2024 ప్రామాణికంగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ ఓటరు జాబితా రూపొందించామని, అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా నూతనంగా నమోదైన ఓటర్ల జాబితా వివరాలను మరోసారి ధ్రువీకరించుకోవాలని ఆయన సూచించారు. పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించడం జరిగిందని, ఓటరు జాబితాలో వచ్చే మార్పులపై ఎప్పటి కప్పుడు స్థానిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా వినూత్న రీతిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఈ వీడియో కాన్పరెన్సులో భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, ఇల్లందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, కొత్తగూడెం ఆర్ డి ఓ మధు, ఎన్నికల విభాగం సూపరిండెంట్ దారా ప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, ఇల్లందు, భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెం తాసిల్దార్లు, తదితరులు పాల్గోన్నారు.



## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ని కలిసిన బి ఆర్ ఎస్ పార్టీ నేతలు

పాల్వంచ సూర్య ( మేజర్ న్యూస్)-రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పదవీకాలం ముగియనుండటంతో మరల తిరిగి కెసిఆర్ సారధ్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ వేసి రెండవ సారి రాజ్యసభకు ఎన్నిక కానుండటంతో ఆయన ని పాల్వంచ బి ఆర్ ఎస్ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజే సారు.కలిసిన వారిలో పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్, పెద్దమ్మ తల్లి దేవాలయ ధర్మకర్త చింతా నాగరాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యడవల్లి నవీన్, భూక్యా చందు నాయక్, గోవాడ రవి తదితరులు హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వద్దిరాజు రవిచంద్ర స్వగృహానికి వెళ్లి ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనని కలిసిన నాయకులను ఉద్దేశించి రవిచంద్ర మాట్లాడుతూ త్వరలో పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయని ఆ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, రాష్ట్రంలో అధికారం కోల్పోయామని ఎవరు అధైర్య పడవద్దని ప్రతి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యునికి పార్టీ అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ సభ్యులకు ఎప్పుడు ఏ విధమైన అవసరం వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు.



# కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేసిన- ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ పరిధిలో సివిల్ డిపార్ట్మెంట్ లో హౌస్ కీపింగ్ పనులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ విజ్ఞప్తి మేరకు యూనిఫామ్ ను సరఫరా చేయగా వాటిని సోమవారం నాడు సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య కాంట్రాక్ట్ కార్మికులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడిగిన వెంటనే దుస్తులను సరఫరా చేసిన కాంట్రాక్టర్ఎస్ . రంగయ్య శెట్టి కి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కే నరసింహ, వినోద, అనసూర్య, శంకర్, లక్ష్మి, శాంత తదితరులు పాల్గొన్నారు.

# బాలల సంరక్షణాలయాలలో విద్యా, వసతి కల్పించడం చట్టరీత్యా నేరం..

**-అమ్మ అనాధ శరణాలయం,మెర్సీ స్పెషల్ నీడ్ చిల్డ్రన్ హోం మూసివేత**

**-జిల్లా సంక్షేమ అధికారిణి విజేత**



కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ముఖ్య కార్యనిర్వహణ అధికారిణి, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, హైద్రాబాదు వారి ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని (2) బాలల సంరక్షణాలయాలను చట్టరీత్యా మూసివేయడం జరిగినదని జిల్లా సంక్షేమ అధికారిణి విజేత సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. పేద, మధ్య తరగతి, పాక్షిక అనాథల కు ప్రత్యేక అవసరాలు కలిగిన బాలబాలికలకు బాలల సంరక్షణాలయాలలో విద్యా, వసతి సౌకర్యాలు కల్పించడం చట్టరీత్యా నేరం ఐనందున 1. అమ్మ అనాధ శరణాలయం, హేమచంద్రపురం, లక్ష్మీదేవిపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 2. మెర్సీ స్పెషల్ నీడ్ చిల్డ్రన్ హోం, యం.పి. బంజర, బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం. ఈ రెండు బాలల సంరక్షణాలయాలను మూసివేస్తున్నట్లు సోమవారం పత్రికాముఖంగా తెలియజేసారు.

# టి.యస్.ఆర్టీ.సీ.లాజిస్టిక్స్ ద్వారా రూ.299 లకే మేడారం ప్రసాదం

**వైరాసూర్యమేజర్ న్యూస్:** టిఎస్ఆర్టిసి లాజిస్టిక్ ద్వారా మేడారం సమ్మక్క సారలమ్మ ప్రసాదాన్ని కేవలం 299 రూపాయలకే భక్తులకు అందించనున్నట్లు మధిర డిపో మేనేజర్ డి. శంకరరావు తెలిపారు. శుక్రవారం స్థానిక డిపో కార్యాలయంలో సమ్మక్క సారలమ్మ ప్రసాదం పంపిణీకి సంబంధించిన పేటీఎం క్యూఆర్ కోడ్ పోస్టర్లను డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ బి. వెంటేశ్వరావు తో కలిసి ఆయన ఆవిష్కరించారు. మేడారం సమ్మక్క సారలమ్మ ను ప్రత్యక్షంగా దర్శించుకోలేని భక్తుల సౌకర్యార్థం టిఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ప్రసాదాన్ని పంపిణీ చేస్తున్నామని ఆయన సందర్భంగా తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద నుండి పంపిణీ చేస్తున్న ప్రసాదంలో బంగారం(బెల్లం), పసుపు, కుంకుమ ఉంటుందని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర అనంతరం ఈనెల 26 నుండి ముందుగా బుకింగ్ చేసుకున్న భక్తులకు ప్రసాదాన్ని అందించనున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు నేరుగా పేటీఎం క్యూఆర్ కోడ్ ను ఉపయోగించుకొని బుక్ చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9154298584ను గాని 8500666693ను గాని ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

GET TICKETS ON paytm insider

# కన్నుల పండుగగా శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.**





**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవారం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతిష్ట మహోత్సవానికి వేలాదిగా భక్తులు తరలిరావడంతో సోమవారం గ్రామం ప్రత్యేక జాతరను తలపించింది ప్రతిష్టి అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాంతి కల్యాణం నిర్వహించారు. చుట్టుపక్కల మండలాలు గ్రామాల నుండి భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని స్వామి తీర్థ ప్రసాదం స్వీకరించి స్వామి కృపకు పాత్రులయ్యారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శోభాకృత నామ సంవత్సర మాఘ శుద్ధ దశమి ఉదయం 10 26 నిమిషాలకు మృగశిర నక్షత్ర యుక్త మేష లగ్నం పుష్కరాంశ సుముహూర్తమున శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఉష్ణ వాహన శిలా ఆలయ శిఖరం విజయ్ శితల మహా చక్ర బొడ్రాయి ముత్యాలమ్మ నవగ్రహాలు ప్రతిష్టించారు. ప్రతిష్టలను బ్రహ్మశ్రీ ఇంగువ రాజేశ్వర శర్మ సిద్ధాంతి ఆచరత్వమున బ్రాహ్మణోత్తములచే జరిపించారు. ఆలయ ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హాజరైప్రత్యేక పూజలు నిర్వహించారు. వైరా నియోజకవర్గ ప్రజల సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ కౌన్సిలర్లు మాదినేని సునీత బత్తుల గీత దారెల్లి పవిత్ర కుమారి గద్దె నీరజ మాజీ మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ధ్వజస్తంభం వద్ద పసుపు కుంకుమ నవధాన్యాలతో పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం ను శాసనసభ్యులు రాందాస్ నాయక్ నాయక్ ప్రారంభించారు. ప్రత్యేక కౌంటర్లను కట్ల రంగారావు శీలం వెంకట నర్సిరెడ్డి పొదిలి హరినాథ్ కర్నాటి హనుమంతరావు ఏదునూరి సీతారాములు కట్ల సంతోష్ ప్రారంభించారు. మహా అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చింత నిప్పు మురళీధర్ రావు కొల్లి వెంకటేశ్వరావు కొల్లి నాగేశ్వరరావు కొల్లి రమేష్ దొంతబోయిన వెంకటేశ్వర్లు హరికృష్ణ తదితరులు భక్తులుకు ప్రతిష్ట కార్యక్రమం తిలకించేందుకు ఎల్ఈడి సౌకర్యం ఏర్పాట్లను చేశారు.



# సమ్మక్క జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు -ఎండి రజాక్



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-చుంచుపల్లి మండలం రుద్రంపూర్, గౌతమ్ పూర్, నందు గల సమ్మక్క సారక్క గద్దల వద్ద సింగరేణి సంస్థ ద్వారా ఏరియా వర్క్ షాప్ నుండి ఏర్పాటుచేసిన లైటింగ్ , ఎలక్ట్రికల్ వర్క్స్ సమ్మక్క సారక్క జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని ఎవ్వరికి ఇబ్బంది కలగకుండా ఉండాలని, ఈ జాతర కు సహకరించిన అధికారులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేసారు .అనంతరం ,గుడి కమిటీ సభ్యులు జాతరలో జరుగుతున్న పనులను పర్య వేక్షించారు,ఈ కార్యక్రమంలో గుడి కమి టీ సభ్యులు ఎండి రజాక్, గోపు కుమా రస్వామి,ఎం.రామచంద్రరావు, రవీంద ర్, బిక్షపతి, గట్టయ్య,సమ్మయ్య పి.కుమార్, సత్యనారాయణ,బాలాజీ (కిరాణం), వెంకటేశ్వర్లు, భక్తులు, మిత్రులు శ్రేయోభిలాషులు, ఎలక్ట్రికల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బొగ్గు రవాణాలో రికార్డుల పరంపరను కొనసాగిస్తున్న కొత్తగూడెం ఏరియా

కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )- ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి కొత్తగూడెం ఏరియాలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా బొగ్గు రవాణా 135.36 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింది తద్వారా గత ఆర్థిక సంవత్సరం 2022-23 మొత్తంలో 135.06 లక్షల టన్నుల అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన రికార్డును 42రోజుల ముందుగానే అధిగమించడం జరిగింది.ఈ అత్యధికం బొగ్గు రవాణా రికార్డును రోడ్ మార్గం ద్వారా 26.71 లక్ష టన్నులు బొగ్గు రవాణా జరగగా రైలు మార్గం ద్వారా 108.64 లక్ష టన్నుల బొగ్గు రవాణా చేసి ఇప్పటివరకు మొత్తం 135.36 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మాట్లాడుతూ ఈ స్థాయిలో బొగ్గు రవాణా రికార్డును సాధించడంలో భాగస్తులు అయినటువంటి ఉద్యోగులకు, అధికారులకు , యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది అలాగే ఇదే స్ఫూర్తితో ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన రోజులు కూడా రక్షణతో ఈ యొక్క బొగ్గు రవాణాను చేసి సింగరేణిలోనే కొత్తగూడెం ఏరియాను బొగ్గు రవాణాలో మొదటి స్థానంలో ఉండేలా మరియు ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి , రవాణా సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.



# కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని

- ఆస్పత్రి నిర్వహణ నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి
- మెరుగైన సేవలందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించండి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )** –భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆస్పత్రిని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్నివార్డులను, డియాలసిస్ సెంటర్ను సందర్శించి రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపరిశుభ్రన్గా వున్న పరిసరాలు, బాత్రూములు, మరుగుదొడ్ల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వార్డుల్లో, ఆస్పత్రి ఆవరణలో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు రోగుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమిదివందల మందికి పైగా ఇన్ పేషెంట్లుగా ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని వీరికి సరైన సౌకర్యాలు అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలే ప్రభుత్వ వైద్యశాలలను సందర్శింస్తారని ఇలాంటివారికి మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వ వైద్యంపై నమ్మకాన్ని కలిగించాల్సిన భాద్యత వైద్య శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బందిపై ఉందన్నారు. ఏజెన్సీ మండలాలకు, గ్రామాలకు కేంద్రమైన జిల్లా ఆస్పత్రిలో సరైన వైద్యసేవలు అందడంలేదని ఆరోపణలు వస్తున్నాయని, దీన్ని సరిచేసుకోవాల్సిన భాద్యత జిల్లా వైద్య శాఖపై ఉందన్నారు. అంబులెన్సు సౌకర్యంతో పాటు మరో ఐదు డయాలసిస్ యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఈ అంశంపై వైద్యశాఖ మంత్రిని, రాష్ట్ర స్థాయి అధికారులను సంప్రదించి వాటి ఏర్పటికోసం కృషి చేస్తానని అన్నారు. కొద్ది రోజుల్లో మరోసారి ఆస్పత్రిని సందర్శిస్తానని, అప్పటిలోగా లోటుపాట్లు సరిచేయాలని, లేనిపక్షంలో తగు చర్యకు సిఫార్సు చేయాల్సివస్తుంది హెచ్చరించారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, ప్రసూతి సూపరింటెండెంట్ లక్ష్మణ్ రావు, డిసిఎంఎస్ రవిబాబు, డిఎం అండ్ హెచ్వో శిరీష, ఆర్ఎంవో పుష్పలత, స్థానికులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, గడ్డం ప్రభాకర్, యు హరీష్, సత్యనారాయణ, ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిస్కారానికే ప్రజావాణి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**



కొత్తగూడెం కలెక్టరేట్ ,సూర్య (మేజర్ న్యూస్ )– ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారా నికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారాన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని ఎలా ఉన్నాయి . బి. వీరంరాజు ప్రొప్రైటర్ వై జె ఆర్ ఏజెన్సీస్ మర్లపాడు గ్రామం, వేంసూర్ మండలం, ఖమ్మం జిల్లా వాస్తవ్యులు. తాము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల గ్రామ పంచాయతీలకు మొక్కలు, ట్రీ గార్డ్స్, బ్లీచింగ్ మరియు సున్నం మొదలగునవి సెక్రటరీ మరియు సర్పంచులు కోరిన మేరకు సప్లై చేసి నానని, 2020-21, 2021-22 సంవత్సరంలలో సప్లై చేసిన వాటికి నేటి వరకు ఎటువంటి చెల్లింపులు జరగబడలేదని, సర్పంచుల పదవీకాలం ముగిసినందున స్పెషల్ ఆఫీసర్ పదవీకాలంలో అయినా చెల్లించ గలరని కోరిన దరఖాస్తును జిల్లా పంచాయతీ అధికారికి ఎండాస్మెంట్ చేయనిది. ముఖ్యమంత్రి ప్రజావాణి కి 38దరఖాస్తులు వచ్చినట్లు దరఖాస్తుదారులకు ఏడు రోజుల్లోగా నోటీసులు జారీ చేసి తదుపరి క్షేత్రస్థాయిలో పరీక్షించి నివేదికలు ఆన్లైన్లో సీఎం గారి కార్యాలయం పంపినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి రాంబాబు , డిఆర్ఓ రవీంద్రనాథ్ డి ఆర్ డి ఎ పి డి విద్యాచందన, జిల్లా అధికారులందరూపాల్గొన్నారు.

# జాడలేని కౌన్సిలర్లు-వీగి పోయిన అవిశ్వాసం

- -చైర్ పర్సన్ గా కాపుకే మద్దతు
- -నెరవేరని భీమా ప్రయత్నాలు
- -అసమ్మతి కౌన్సిలర్ల ఆశలు గల్లంతు
- -ఎట్టకేలకు బిఆర్ఎస్ దే పై చేయి
- -అసమ్మతి నేతలను నమ్మిన కాంగ్రెస్ కి ఎదురుదెబ్బ









**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**–సోమవారం హై టెన్షన్ వాతావరణంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నాటకీయ పరిణామాల మధ్య జరుగుతుందని ఊహించినప్పటికీ, అసమ్మతి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేనందున, తీర్మానం వీగిపోయినట్లు ఆర్డీవో మధు ప్రకటించారు. కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ని విభేదించి ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రకటించాలని కోరుతూ గత నెలలో 22 మంది కౌన్సిలర్ల సంతకాలతో భీమా శ్రీవల్లి ఆధ్వర్యంలో కలెక్టర్ ప్రియాంక అలను కలిసి అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయవలసిందిగా కోరడం విధితమే. తక్షణమే స్పందించిన కలెక్టర్ ఫిబ్రవరి 19న స్పెషల్ ఆఫీసర్ ని నియమిస్తూ మున్సిపల్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానానికి ఆదేశించారు. కలెక్టర్ కు కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పై సొంత పార్టీ కౌన్సిలర్లు 22 మంది వ్యతిరేకంగా సంతకాలు చేసిన లేఖను అందివ్వడంతో ఏలాంటి నాటకీయ పరిణామాలు జరుగుతాయోనని అంతా భావించారు. అవిశ్వాసానికి ముందే ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కు చెందిన కొందరు అసమ్మతి కౌన్సిలర్లు కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడంతో అవిశ్వాసం పై మరింత చర్చకు దారి తీసింది. అవిశ్వాసంలో నెగ్గెందుకు ప్రత్యర్థి వర్గం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ సోమవారం పోలీస్ బందోబస్తు మధ్య ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంలో కావలసిన సంఖ్యాబలాన్ని చూపించకపోవడంతో ఏలాంటి ఉత్కంఠ లేకుండానే ఏకపక్షంగా చైర్ పర్సన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ అవిశ్వాస తీర్మానంలో ఎవరికివారు వారి వర్గాలను కాపాడుకునేందుకు భారీగానే నగదు చేతులు మారాయని కొత్తగూడెం వ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది.

**-సమయం గడుస్తున్నా కానరాని కౌన్సిలర్లు**

ఉదయం 11 గంటలకు స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో మధు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో బలపరీక్ష ప్రారంభం కాగా సమయానికి కౌన్సిలర్లు ఎవరు హాజరు కాకపోవడంతో సమయాన్ని 1.30 గంటలకు వరకు పొడిగిస్తూ ఆర్డీవో మధు నోటీస్ జారీ చేశారు. సమయం పొడిగించినప్పటికీ 2 గంటల వరకు 36 మంది కౌన్సిలర్లలో ఒకే ఒక్క మహిళా 28వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ మండల ఆమని మాత్రమే హాజరు కావడం కొసమెరుపు. ఒక్క స్వతంత్ర కౌన్సిలర్ హాజరు కావడం కూడా నాటకీయ పరిణామమేనని, ఏ ఒక్కరు హాజరు కాకపోతే ప్రత్యర్థి వర్గానికి కోర్టుకు వెళ్లే అవకాశం ఉండడంతో, స్వతంత్ర అభ్యర్థిని రంగంలోకి దింపారని పలువురు చర్చిస్తున్నారు. ఇంతటి ఉత్కంఠకు తెర తీసి ఎక్కడి వారు అక్కడే గమ్మున కూర్చొని కొందరు గోవాలో విలాసాలతో గడుపుతూ మరికొందరు కానరాకపోడం తో స్థానికంగా తీవ్ర విమర్శలకు దారితీసింది. వరుసగా రెండు రోజులు సెలవు దినం కావడం తో వివిధ సమస్యలతో మున్సిపల్ కార్యాలయానికి వచ్చేవారికి మున్సిపల్ సేవలు నిలిచిపోవడంతో తీవ్ర అసంతృప్తి తో వేనుతిరిగారు.

## పార్లమెంట్ నియోజకవర్గాల సదస్సును జయప్రదం చేయండి. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సీతారాములు..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )– ఈనెల 21వ తేదీన ఖమ్మంలో నిర్వహించే పార్లమెంట్ నియోజకవర్గాల సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సొరకాయల సీతారాములు కోరారు ఈ సందర్భంగా మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో సోమవారం ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో భాగంగా సీతారాములు మాట్లాడుతూ ఖమ్మం అంబేద్కర్ భవన్ లో 21వ తేదీన జరిగే పార్లమెంటు నియోజకవర్గాల సదస్సు కు సామాజిక ఉద్యమాల పితామహుడు మహాజన గొంతుక కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయున్నారని ఆయన తెలిపారు ఈ క్రమంలోనే ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొలికి పోగు ముసలయ్య మాదిగ,రాయల పుల్లారావు మాదిగ, రావూరి వీరయ్య మాదిగ,అశోక్,ప్రసాద్, కనిగడప శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**–మృతి చెందిన ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా ఉంటా**

**– శ్రీరాముల విశ్వనాథ్ ముదిరాజ్**



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– మండల పరిధిలోని హమాలి కాలనీలో ఆటో డ్రైవర్ గా జీవనం కొనసాగిస్తూ ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన కారింగుల రాజు ముదిరాజ్ కుటుంబానికి ఆదివారం శ్రీరాముల రాయమల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీరాముల విశ్వనాథ్ ముదిరాజ్ చేతుల మీదుగా ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేశారు. శ్రీరాముల రాయమల్లు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక సభ్యులు శ్రీరాముల విశ్వనాథ్ మాట్లాడుతూ గుండెపోటుతో మృతి చెందిన రాజుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు వారికి చదువు కి అవసరమైన ఖర్చులను తానే భరిస్తానని, అలాగే వారికి ఏ విధమైన అవసరం ఉన్నా ట్రస్ట్ సభ్యులని సంప్రదించాలని కోరారు. అలాగే శ్రీరాముల రాయమల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ముందు ముందు ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, అలాగే నిజమైన పేదవారు వారి అవసరం నిమిత్తము మా సేవా సభ్యులని సంప్రదిస్తే వారికి తగిన సహాయం అందిస్తామని చెప్పి శ్రీరాముల రాయమల్లు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక సభ్యులు శ్రీరాముల విశ్వనాథ్ ముదిరాజ్ అన్నారు. సేవా సంస్థ ద్వారా సహాయం అందుకున్న వారు సమస్త కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీరాముల విశ్వనాథ్ లక్ష్మి, స్వప్న, పిట్టల సంపత్, పులిగుజా సంపత్, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.